

2లో

**కోరే సోదరులను పరామర్శించిన మాజి ఎమ్మెల్యే అన్నా**

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
మార్చి : 12 బుధవారం సంపుటి : 29 సంచిక : 60

# మోసానికి ప్రతిరూపం ముఖ్యమంత్రి చంద్రబాబు



**- హామీలన్నీ గాలికి**

**- ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్**

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (మార్చి 11):

ఎన్నికల నాటి హామీలు ఎక్కడ....వెలుగొండ నిర్వాసితులకు పరిహారం ఎక్కడ.. ప్రశ్నిస్తే 11 అంటారు...ఆ పదకొండే ఆరు కోట్ల మంది ప్రజలతో సమానం...మోసానికి ప్రతిరూపంగా ప్రస్తుతం కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి చరిత్రలో నిలుస్తారని, నిలిచారని ఎర్రగొండపాలెం శాసనసభ్యులు, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. నియోజక వర్గంలోని త్రిపురాంతకం మండలంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పనితీరుపై మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి తొమ్మిది నెలలు గడిచిన వారు చేపట్టిన కార్యక్రమాలు రాష్ట్ర ప్రజలందరికీ తెలిసిన విషయమే అన్నారు. పింఛన్లు లేవు తొలగించాము, మహిళలకు ఉచిత బస్సు లేదు ఆలోచిస్తాము, బీసీలకు 15000 లేవు చూస్తున్నాము,రైతుకు భరోసా లేదు త్వరలోనే ఇస్తాము,స్కాలర్షిప్లు గత ప్రభుత్వంలో తప్పులు జరిగాయి వెతుకుతున్నామని త్వరలోనే అది కూడా చేస్తామని, మార్కాపురం జిల్లా చేస్తాము... వెలుగొండ ప్రాజెక్ట్ శంకుస్థాపన చేసింది మేమే త్వరలోనే పూర్తి చేస్తాము..అంటూ కల్లబొల్లి కబుర్లు చెబుతూ రాష్ట్ర ప్రజలను నిట్టనిలువుగా మోసం చేసిన ఏకైక ముఖ్యమంత్రి,ఏకైక ప్రభుత్వంకూటమి ప్రభుత్వమని ఎమ్మెల్యే తాటిపర్తి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టి తొమ్మిది నెలలు గడిచిన వారు చేసిన అభివృద్ధి కేవలం శూన్యం అన్నారు.అధికారం చేపట్టడానికి మూడు పార్టీలు కుమ్మక్కై అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం హామీల అమలులో మాత్రం విఫలమైందన్నారు. చంద్రబాబు అంటేనేహామీలు ఇస్తాం వాటిని మర్చిపోతాం అన్న రీతిన యధావిధిగా తన నైజాన్ని బయట పెట్టినట్లు ఆయన పేర్కొన్నారు... ఎన్నికల సమయంలో పెన్షన్లను పెంచుతామని చెప్పారని పెంచిన పెన్షన్లను సైతం పలువురిని తొలగించిన ఘనత ఆయనకు మాత్రమే దక్కిందన్నారు. అంగన్వాడి వర్కర్లకు వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చి అధికారం చేపట్టిన ఈ ప్రభుత్వం ప్రస్తుతం వారు సమస్యలపై పోరాటం చేస్తుంటేఎక్కడికక్కడ అణిచి వేసిన ఘనత ఈయనకు మాత్రమే దక్కిందన్నారురాష్ట్రంలోని మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని హామీ ఇచ్చి మహిళల ఓట్లు దండుకున్న కూటమి ప్రభుత్వం ప్రస్తుతంఉచిత బస్సు ఎక్కడా అంటే మీనమేషాలు లెక్కిస్తుందన్నారు. ప్రతి ఆడబిడ్డకు 1500 ప్రతి మహిళకు 15000 ఎక్కడ అంటూ అయన ప్రశ్నించారు... ప్రశ్నిస్తే ప్రతి ఒక్కరిని అణగ దొక్కటమే లక్ష్యంగా ప్రస్తుత కూటమి ప్రభుత్వ పనితీరు ఉందని ఆయన విమర్శించారు... గత ప్రభుత్వంలో రైతాంగానికి మిర్చి రైతులకు 19,000 పలికిన మిర్చి ధర ప్రస్తుతం 12000 కూడా దాటడం లేదని మిర్చి వేసిన రైతు నిట్ట నిలువున మోసపోయారన్నారు.. రైతుకు భరోసా కల్పిస్తామని హామీ ఇచ్చి అధికారం చేపట్టిన ఈ ప్రభుత్వం దేనికి ఏమి సమాధానం చెబుతుంది అంటూఆయన అన్నారు. ఎన్నికల సమయంలో విద్యనభ్యసించే ప్రతి ఒక్కరికి చిన్నారికి ప్రభుత్వ ప్రైవేటు అనే తేడా లేకుండా గృహాలలో ఎందరి విద్యార్థులు ఉంటే ప్రతి ఒక్కరికి 15000 అంటూ ప్రచారం నిర్వహించి తొమ్మిది నెలలు గడిచిన ఆ దీవెనను మరిచిన ఘనత ఈ ప్రభుత్వానికి మాత్రమే దక్కిందన్నారు.గతంలో జగనన్న పేద ప్రజల వైద్య సదుపాయాల కై మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేస్తే వాటికి నిధులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసిన ఘనత వాటిని సైతం నిర్వీర్యం చేసిన ఏకైక వ్యక్తి ప్రభుత్వం చంద్రబాబు ప్రభుత్వం మాత్రమే అన్నారు. పశ్చిమ ప్రాంత జల వరప్రసాదిని అయిన వెలుగొండ ఆజ్యం పోసింది తానే అంటూ 90 దశకంలో శంకుస్థాపన తానే చేశానని

2లో

## వృధాగా పోతున్న సాగర్ నీరు





**- మరమ్మతులకు సిద్ధమైన అధికార యంత్రాంగం**

అగ్ని న్యూస్,మార్కాపురం (మార్చి 11): పట్టణంలోని విద్యానగర్ లో మొదటి లైన్ లో సాగర్ నీరు పైపులు పగిలి మురుగు కాల్వల ద్వారా వృధాగా పోతున్న వైనం కనిపించింది.

2లో

## యువత పోరు అంటూ వైకాపా కొత్త నాటకం

**- విద్యార్థులు వైసీపీ మాయలో పడవద్దు**

**- బీజేపీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి**





(అగ్ని ప్రతినిధి, విజయవాడ)దారెడ్డి

విద్యా వ్యవస్థని సమూలంగా నాశనం చేసిన వైసీపీ నేతలు యువత ఫీజు పోరు అంటూ కొత్త నాటకానికి తెర లేపారని బీజేపీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి దుయ్యబట్టారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. వైసీపీ నేతల పాలనా తీరు కారణంగా చాలావరకు విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వారి హయాంలో విద్యార్థులకు

2లో

## కోరే సోదరులను పరామర్శించిన మాజి ఎమ్మెల్యే అన్నా

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్,మార్కాపురం(మార్చి 11): మండలం లోని శివరామపురం గ్రామంలో కోరే శ్రీనివాసరెడ్డి,కోరే భూపాల్ రెడ్డి లు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఈ విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజి శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త అన్నా వెంకట రాంబాబు, మంగళవారం శ్రీనివాసరెడ్డి, భూపాల్ రెడ్డి లను పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. అన్నా రాంబాబు వెంట పలువురు పార్టీ నాయకులు ఉన్నారు.

## వృధాగా పోతున్న సాగర్ నీరు

మొదటి పేజి తరువాయి

దీనిపై అగ్ని ప్రతినిధులు కమిషనర్ నారాయణ రావు కు సమాచారం ఇచ్చారు. ఆయన వెంటనే సిబ్బందిని పిలిపించి, స్వయంగా దగ్గరుండి సిసి రోడ్డు కింద పైపులు పగిలినట్టు గుర్తించి, సిసి రోడ్డును ఎగలగొట్టి పైపులు బాగు చేసే పనిని ప్రారంభించారు. రోడ్డు క్రింద భాగంలో పైప్ లైన్ ఉండడం, రెండు లేయర్లుగారోడ్డు వేయడం తో పని కాస్త ఆలస్యం అవుతుందని,ఈ సందర్భంగా కమిషనర్ నారాయణ రావు అగ్ని ప్రతినిధికి తెలిపారు. సాగర్ జలాలు విద్యానగర్ లో గృహాలకువదిలిన సమయంలో, పైపు పగిలిన దగ్గర నుండి నీరు అధిక మొత్తంలో వృధాగా పోతుండటంతో, దానిని బాగు చేసే పనిలో మునిసిపల్ యంత్రాంగం చర్యలు చేపట్టింది.

## డిప్యూటీ కలెక్టర్ ను కలిసిన బిజెపి నాయకులు పివి కృష్ణారావు



అగ్ని న్యూస్,మార్కాపురం (మార్చి 11): డిప్యూటీ కలెక్టర్ వెంకట సత్యనారాయణ ను మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి పివి కృష్ణారావు బుధవారం వారి కార్యాలయంలో కలిసి మాట్లాడారు. ముఖ్యంగా ఆర్ఆర్ ప్యాకేజీ ఈ బడ్జెట్లో వచ్చే బడ్జెట్లో ఎంత నిధులు విడుదలవుతాయని అడిగి తెలుసుకోవడం జరిగిందని, వచ్చే బడ్జెట్లో మరో 80 కోట్లు రిలీజ్ అవుతున్నాయని డిప్యూటీ కలెక్టర్ తెలిపినట్లు వి కృష్ణారావు తెలిపారు.మిస్సయిన రైతులకు కూడా ఆర్ఆర్ ప్యాకేజీ వచ్చేట్లుగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తో మాట్లాడడం జరిగిందని కృష్ణారావు పేర్కొన్నారు.

పంతులు
మెస్
ఆర్‌టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

## మోసానికి ప్రతిరూపం ముఖ్యమంత్రి చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

ప్రగల్బాలు పలికారని కానీ ఏనాడైనా వెలుగొండప్రాజెక్టులకు ఆయన ప్రభుత్వం ఉన్న హయాంలో నిధులు మంజూరుచేశారా అంటూ ఆయన ప్రశ్నించారు.. దివంగత ముఖ్యమంత్రి వైయస్సార్, జగనన్న హయాంలో మాత్రమే వెలుగొండ ప్రాజెక్టు పనులు పూర్తిస్థాయిలో రూపాంతరం చెందాయని ఆయన అన్నారు.. టన్నెల్ల ఏర్పాటుతో పాటు వెలుగొండ ప్రాజెక్ట్ అభివృద్ధి కేవలం వైఎస్సార్ కుటుంబానికి మాత్రమే దక్కుతుందన్నారు... చంద్రబాబు హయాంలో విడుదలైన నిధులు వైయస్సార్, జగనన్న హయాంలో చేపట్టిన కార్యక్రమాలపై బహిరంగ చర్చకు తాను సిద్ధమని రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తిసవాల్ విసిరారు... నిజంగా పశ్చిమ ప్రాంత ప్రజలపై ప్రేమ ఉంటే ఈ ప్రాంత ప్రజల జల వరప్రసాదిని అయిన వెలుగొండ ప్రాజెక్టును సందర్శించడానికి ఎందుకు వెనుకంజ వేసినట్లు ఆయన ప్రశ్నించారు. ఏదోమొక్కుబడిగా కార్యక్రమాలకు హాజరైనట్లు ప్రవర్తించి బహిరంగ సభలో సైతం నాయకులను విమర్శించి వెలుగొండ పైతనకు కపట ప్రేమ ఉన్న విషయాన్ని మరో మారు పశ్చిమ ప్రాంత ప్రజలు అర్థం చేసుకున్నారన్నారు. నిజంగా వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేయాలని ఆపేక్ష ఉంటే ప్రాజెక్టును సందర్శించేవారని కానీ అలా కాక ఏదో మొక్కుబడిగా కార్యక్రమానికి హాజరై ఈ ప్రాంత ప్రజలను మరోసారి మోసం చేసిన ఘనత వారికి మాత్రమే దక్కిందని ఆయన తెలిపారు..విద్యార్థుల బకాయిల విషయానికి వస్తే ఎన్నికల సమయంలో గత ప్రభుత్వం బకాయిలు ఉందని కానీ మీ ప్రభుత్వంలో ఉన్న బకాయిలను 1800 కోట్ల పైచిలుకు బకాయిలను చెల్లించిన ఘనత జగనన్నకు మాత్రమే దక్కిందన్నారు.కానీ ప్రస్తుతం చిన్నారుల విద్యాభివృద్ధికి అవసరమైన విద్యా దీవెన కు, వసతి దీవెన కు నిధులు మంజూరు చేయడానికి మరోమారు కుట్ర పూరిత రాజకీయాలు చేస్తూ తామేదో కోట్లాది రూపాయలను బకాయిలు ఉన్నట్లు పచ్చ పత్రికల్లో ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందని ఆయన అన్నారు. ఈ విషయం రాష్ట్ర ప్రజలందరికీ తెలిసిన విషయమే అని ఏ ప్రభుత్వంలో విద్యార్థులు విద్యాభివృద్ధికి ఎవరు కృషి చేశారు తెలుగు రాష్ట్ర ప్రజలకు తెలుసు అన్నారు. నేడు జరగనున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి స్వచ్ఛందంగా విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు తరలి వస్తున్నారంటే కేవలం 9 నెలల కాలంలోని ఈ కూటమి ప్రభుత్వ పనితీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు అని ఆయన తెలిపారు. ఈ ప్రభుత్వానికైనా రాష్ట్ర ప్రజలు సైతం సమయం ఇస్తారని కానీ ఇచ్చిన హామీలను అమలు చేయాలన్న ఆలోచన లేని ప్రభుత్వాలకు త్వరలోనే రాష్ట్ర ప్రజలే బుద్ధి చెబుతారని ఆయన తెలియజేశారు. ఈపాటికి రోడ్డు ఎక్కిన అంగన్వాడి కార్యకర్తలు, నిరుద్యోగ భృతి ఎక్కడ అంటూ ప్రశ్నించనున్న నిరుద్యోగులు, నాన్నకు ఇంధనం ఇచ్చారు తల్లికి వందనం ఎక్కడ అంటూ ప్రశ్నించనున్న తల్లులు, అన్నం పెట్టే రైతులమైన మాకు ఇస్తానన్న భరోసా ఎక్కడా అంటూ ప్రశ్నిస్తామన్న రైతన్నలు,ప్రతి మహిళకు 1500, ఉచిత బస్సు ప్రయాణం మహిళల ఆర్థిక అభివృద్ధికి అందజేస్తానన్న నిధులు ఎక్కడ అంటూ రాష్ట్రంలోని మహిళలంతా ఏకతాటిపై నిలిచే రోజు త్వరలోనే ఉందని ఆయన తెలిపారు... రాష్ట్రంలో అన్నింటికన్నా మరో గొప్ప విషయం జగనన్న ప్రభుత్వంలో అనేక పరిశ్రమలు ఏపీకి వచ్చాయని కానీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పనితీరు వలన మైక్రోసాఫ్ట్ సంస్థ నోయిడా కు తరలి వెళ్ళిందని దీనిపై ఎలా సమాధానం చెబుతారు అంటూ ఆయన అన్నారు. ఏ ప్రభుత్వమైనా ప్రజల దయాభిక్షతో అధికారం చేపట్టిన తర్వాత ప్రజలకు అనుకూలంగా మాత్రమే పనిచేయాలని అలా కాక తల్లి లాంటి రాష్ట్రాన్ని రాష్ట్ర ప్రజలను మోసం చేయడం నిజంగా దారుణమే అంటూ ఆయన విమర్శించారు. నియోజకవర్గంలో మాత్రం అవినీతి అరాచకం సృష్టిస్తుంది అన్నారు. తాను ఏనాడు ప్రోటోకాల్కై పాకులాడలేదని రాజ్యాంగ నిబంధనల ప్రకారమే నడుచుకున్నట్లు ఆయన పేర్కొన్నారు..అరాచకాలపై ప్రశ్నిస్తే అడ్డగోలుగా కామెంట్లు పెట్టడం ఈ ఇంచార్జ్ కు మాత్రమే దక్కిందన్నారు.నియోజకవర్గంలో గడిచిన తొమ్మిది నెలల కాలంలో జరిగిన అవినీతి ఏ మేర ఉందో చివరకు కూటమి ప్రభుత్వానికి సైతం తెలిసిన విషయమే అన్నారు... మద్యం దుకాణాలు,మట్టి తోలకాలు, ఇసుక కుంభకోణం, పోస్టుల కుంభకోణం, గ్రూపుల ఏర్పాటు, బియ్యం కుంభకోణాలు ఒకటి కాదు చివరకు తాను ప్రజలకు మేలు చేకూరుస్తున్న కూడా దానిని సైతం విమర్శిస్తున్న స్థాయి ఈ నియోజకవర్గ ఇన్చార్జి కి మాత్రమే దక్కిందన్నారు... తనను నమ్మి నన్ను ఆదరించిన నియోజకవర్గ ప్రజలకు తాను ఏనాడుముందుండి వారికి సేవలు చేసుకుంటూనే ఉంటానని అలా కాక ప్రతి పనికి రేటు కట్టి వారిని ఇబ్బంది పెట్టే స్థాయి తనది కాదని తాటిపర్తి అన్నారు. రానున్న రోజుల్లో ఆ ఇంచార్జికినియోజకవర్గ ప్రజలే ముఖ్యంగా నియోజకవర్గ గ్రూపులే తగిన బుద్ధి చెప్తారంటూ ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువత పోరు అంటూ వైకాపా కొత్త నాటకం


మొదటి పేజి తరువాయి

ఫీజులు చెల్లించకుండా వారి జీవితాలతో ఆటలాడారని విమర్శించారు. ఈ సందర్భంగా కొన్ని లెక్కలతో సహా వివరించారు. వైసీపీ హయాంలో ఫీజు బకాయిలు చాలా వరకూ అలాగే ఉన్నాయన్న ఏలూరి.. ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద – రూ.2,832 కోట్లు, వసతి దీవెన బకాయిలు – రూ.989 కోట్లు, పీజీ ఫీజ్ రీయింబర్స్‌మెంట్– రూ.450 కోట్లు , మొత్తం – రూ.4,271 కోట్లు పెండింగ్ పెట్టారని లెక్కలతో సహా వివరించారు. ఎన్డీఏ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాతే ప్రస్తుత విద్యా సంవత్సరానికి గాను రూ. 788 కోట్లు ఫీజులు నేరుగా కాలేజీలకు చెల్లించారని గుర్తుచేశారు.మరోవైపు గత పాలనలో పెట్టిన బకాయిలు కూడా క్రమ పద్ధతిలో విడుదల చెయ్యడానికి కాలేజీల తో మాట్లాడి విడతల వారీగా ఇవ్వడానికి ప్రభుత్వం అంగీకరించిందని గుర్తు చేసారు.. అయితే ఇవేవిపట్టించుకోకుండా విద్యార్థుల ని రెచ్చగొట్టి తద్వారా రాజకీయ లబ్ధి కి వైసీపీ నేతలు యత్నిస్తున్నారని వారి మాయలో పడవద్దని సూచించారు. మరోవైపు మూడు దశల్లో అన్ని ప్రభుత్వ పాఠశాలల దశ మార్చేస్తానంటు గొప్పలు చెప్పిన జగన్ నాడు నేడు కార్యక్రమం ప్రారంభించి రెండో విడత పూర్తి చేయలేదన్నారు. ఈ కారణంగా చాలాచోట్ల విద్యార్థులు అరకొర వసతులతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో విద్యావ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైందని.. అసంబద్ధ సిలబస్ ను అమలుచేసి పిల్లలు, టీచర్లను గందర గోళంలోకి నెట్టేశారు. జగన్ వైఖరితో వందలాది ఎయిడెడ్ స్కూళ్లు కాలగర్భంలో కలిసి పోయాయని ఆరోపించారు. విద్యావ్యవస్థని ఇన్ని రకాలుగా ఇబ్బందులు పెట్టి నేడు వారికోసమే తాము పోరాటం చేస్తున్నామనడం బాధాకరమని ఏలూరి రామచంద్రారెడ్డి విమర్శించారు.

## భూపతిపల్లి, బొందలపాడులో పొలంపిలుస్తుంది కార్యక్రమం



అగ్నిన్యూస్,మార్కాపురం(మార్చి11): మండలంలోని భూపతిపల్లి, బొందలపాడు గ్రామాలలో మంగళవారం పొలంపిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన రైతులతో కలిసి మిరప పంటను పరిశీలించి సస్యరక్షణ చర్యల గురించి తెలిపారు. భూపతిపల్లి, బొందలపాడు గ్రామాల రైతుసేవాకేంద్రాల యందు గ్రామసభలు నిర్వహించడం జరిగింది. ఈ గ్రామసభలలో రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ మే నెల యందు రైతులు తమ పొలాల యందు లోతు దుక్కులు చేసుకోవాలని, భూమి సారవంత మవ్వాలంటే పచ్చిరొట్ట విత్తనాలు జీలుగ, జనుము, పిల్లిపెసర వంటి పైర్లు వేసుకోవాలని తెలిపారు. పచ్చిరొట్ట విత్తనాలు కూడా ప్రభుత్వం సబ్సీడీ పై ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొందలపాడు, భూపతిపల్లి రైతుసేవా కేంద్రం సిబ్బంది రమణీ, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.




## వైకాపా ఆవిర్భావ కార్యక్రమం జయప్రదం చేయండి


అగ్ని న్యూస్,యర్రగొండపాలెం(మార్చి 11): వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం ఉదయం 7:00 గంటలకు వైయస్సార్ సర్కిల్ నందు జెండా ఆవిష్కరణ, దివంగత నేత డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలతో నివాళులు అర్పించడం జరుగుతుందని యర్రగొండపాలెం వైసీపీ మండల కన్వీనర్ ఏకుల ముసలా రెడ్డి తెలిపారు. ఈ తదుపరి కార్యక్రమాల తర్వాత యర్రగొండపాలెం నియోజకవర్గం శాసనసభ్యులు, రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపత్రి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో యువత పోరు కార్యక్రమం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో విద్యార్థులు యువత భాగ్య స్వాములు కావాలని తెలిపారు. కావున యర్రగొండపాలెం మండల ఎంపీపీలు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, సర్పంచులు, నాయకులు,కార్యకర్తలు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## కిట్స్ కళాశాలలో మాంగో డీబీ వర్క్‌షాప్




అగ్నిన్యూస్,మార్కాపురం(మార్చి11): కృష్ణ చైతన్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్సెస్ లో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ సి ఎస్ ఈ విభాగం ఆధ్వర్యంలో మాంగో డి బి హాండ్స్ ఆన్ ఎక్సపీరియన్స్ వర్క్‌షాప్ ఏర్పాటు చేయబడింది. కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగం డీన్ మాట్లాడుతూ మార్చి 11 నుండి 18 వరకు వర్క్‌షాప్ నిర్వహించడం జరుగుతుందని ఈ నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు కిట్స్ కళాశాల యాజమాన్యం ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ వర్క్‌షాప్‌లో విద్యార్థులకు మాంగో డి బి డేటాబేస్ పై ప్రాక్టికల్ అనుభవం కల్పించబడుతుందని,ఇండస్ట్రీ నిపుణులు మాంగో డి బి ప్రాముఖ్యత, వినియోగం, రియల్-టైమ్ అప్లికేషన్లపై అవగాహన కల్పించనున్నారని తెలిపారు. విద్యార్థులు పరిశ్రమలో జరుగుతున్న తాజా పరిణామాలను తెలుసు కోవడానికి, ప్రాక్టికల్ పరిజ్ఞానం పొందేందుకు ఇలాంటి వర్క్‌షాప్‌లు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఇంజినీరింగ్ విద్యార్థులు తమ టెక్నికల్ నైపుణ్యాలను పెంచుకునేందుకు ఇది ఉత్తమ అవకాశమని ఆసక్తి గల విద్యార్థులు ఈ వర్క్‌షాప్‌లో పాల్గొని ప్రయోజనం పొందవచ్చుని తెలిపారు.

## సర్వంగా సుందరంగా ముస్తాబైన కోనేరు







### - నూతన శోభ సంతరించుకున్న కోనేటి ప్రాంతం

### - 13 న అత్యంత వైభవంగా స్వామివారి తెప్పోత్సవం


అగ్ని న్యూస్,పొదిలి (మార్చి 11): పొదిలి లో మొట్ట మొదటిసారి భక్తుల సంకల్పం ...ఎమ్మెల్యే చొరవతో శ్రీ పార్వతి సమేత నిర్మమహేశ్వర స్వామి వారికి తెప్పోత్సవం నూతన కార్యక్రమానికి భక్తులు, ఔత్సహికులు శ్రీకారం చుట్టారు. భక్తుల కోరిక మేరకు మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి చొరవ తీసుకొవడంతో కొనేటి పున: నిర్మాణ పనులు వాయు వేగంతో జరుగుతున్నాయి. స్దానిక టిడిపి నాయకులు గునుపూడి భాస్కర్ దగ్గరుండి పనులను పర్యవేక్షిస్తు నిర్విఘ్నంగా పూర్తి చేసారు. తొలిసారి ఎమ్మెల్యే కందుల ఆధ్వర్యంలో స్వామివారికి విశేషంగా తెప్పోత్సవం ఈనెల 13న నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఉభయదాతలుగా గునుపూడి భాస్కర్ వారి సహెుదరులు,పేర్ల వెంకట శ్రీనివాసరావు వారి సహెుదరుల ఆధ్వర్యంలో తొలి సారి ఉభయం జరగనుంది. శిధిలావస్దకు చేరి అస్తవ్యస్తంగాఉన్న కొనేరును కుటమి ప్రభుత్వంలో నూతన శొభ సంతరించుకొవడం ఆలయ చరిత్రలో గుర్తుండిపొయే సందర్భమని పలువురు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## పార్టీ ఆవిర్భావ ఉత్సవాల్లో పాల్గొనండి




అగ్నిన్యూస్,పెద్ద దోర్నాల (మార్చి 11): వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నేటి ఉదయం 7 గంటలకు దోర్నాల లోని నటరాజ్ సెంటర్ వద్ద గల వైయస్సార్ విగ్రహం వద్ద పార్టీ జెండా ఆవిష్కరణ, దివంగత నేత డా.వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలతో నివాళులు అర్పించడం జరుగుతుందని దోర్నాల మండల వైయస్సార్సీపీ కన్వీనర్ గంటా వెంకట రమణారెడ్డి తెలిపారు.తదుపరి ఉదయం 10:00 గంటలకు ఒంగోలు కలెక్టరేట్ వద్ద, రాష్ట్ర అధికార ప్రతినిధి యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో యువత పోరు కార్యక్రమం జరుగుతుందని ఈ కార్యక్రమంలో విద్యార్థులు యువత భాగ్య స్వాములు కావాలని కోరారు.దోర్నాల మండల ఎంపీపీ,జడ్పీటీసీ, సర్పంచులు,ఎంపీటీసీలు సీనియర్ నాయకులు,పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు, వివిధ కమిటీలలో పదవులు ఉన్నవారు,గ్రామ నాయకులు కార్యకర్తలు, వైయస్సార్సీపీ అభిమానులు ఈ కార్యక్రమంలలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.




## నేడు శ్రీ సాధనలో హెటిరో సంస్థ నియమాకాలు

అగ్నిన్యూస్,మార్కాపురం,(మార్చి11): సుప్రసిద్ధ ఫార్మాస్యూటికల్ సంస్థ హెటిరో మార్కాపురంలోని శ్రీ సాధన డిగ్రీ కళాశాల వేదికగా బుధవారం నియామకాలు నిర్వహించ నున్నదని ప్రిన్సిపాల్ డాక్టర్ కప్ప గంతుల మధుసూదన్ తెలిపారు. కళాశాల ప్రాంగణ నియామకాల విభాగం ఆధ్వర్యంలో రాత, మౌఖిక పరీక్షల ఆధారంగా జరగనున్న ఈ నియామక ప్రక్రియలో కెమిస్ట్రీ ప్రధాన అంశంగా డిగ్రీ చదివిన విద్యార్థులతో పాటు బీఎస్సీ ఎమ్మెస్సీ కెమిస్ట్రీ చేసిన వారు బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ లో,బీకాం బిఎ ఐటిఐ లో ఫిట్టర్, ఎలక్ట్రీషియన్ చేసిన వారు పాల్గొనవచ్చని ఎంపికైన ఉద్యోగాన్ని బట్టి కంపెనీలు చట్ట ప్రకారంగా వేతనాలతో పాటు ఇతర సౌకర్యాలు కల్పించబడతాయని హెటిరో రిక్రూట్మెంట్ అధికారి కే సమీర్ తెలిపారు. బుధవారం ఉదయం తొమ్మిది గంటల నుండి ఉద్యోగాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమవుతుందని ఆసక్తి గలవారు పూర్తి బయోడేటా తో పాటు ఒక జత ఉత్తీర్ణతా పత్రాల నకళ్ళను, ఆధార్ కార్డు నకలు, స్మార్ట్ ఫోన్ తీసుకుని నేరుగా కళాశాలకు హాజరు కావాలని ప్రాంగణ నియామకాల విభాగం సమన్వయకర్త కే పవన్ కుమార్ తెలిపారు.మరిన్ని వివరాలకు 9246468076, 9052211606, 9440748307 లను సంప్రదించాలని ప్రిన్సిపల్ డాక్టర్ కె మధుసూదన్ తెలిపారు.

## దక్షిణాది రాష్ట్రాలు మేల్కోవాలి : సీఎం చంద్రబాబు



(అగ్ని ప్రతినిధి,అమరావతి)

జనాభా తగ్గడం వల్ల ఎంపీ సీట్లు తగ్గుతాయనే భావన ఉంది. నేనలా ఆలోచించటం లేదు. మనకు దేశం ముఖ్యం.. తర్వాతే రాష్ట్రం. దక్షిణాది రాష్ట్రాలు మేల్కొనాల్సిన సమయం వచ్చింది. జనాభా పెరుగుదల గురించి ఆలోచించాలి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఏపీ ప్రణాళిక విభాగం ఆధ్వర్యంలో అమరావతి లోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో "పాపులేషన్ డైనమిక్ డెవలప్మెంట్" సదస్సు జరిగింది. ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న సీఎం మాట్లాడుతూ... సాధారణ ప్రసవాలు పెరగాలి, సిజేరియన్లు తగ్గాలన్నారు. రెండు జీతాలు, ఒక్క సంతానం చాలని చాలా మంది అనుకుంటున్నారు. జనాభా పెరుగుదలపై నిశ్శబ్దం వీడాలి, చర్చ జరగాలన్నారు. ప్రభుత్వం కూడా జనాభా పెరుగుదలకు చర్యలు తీసుకుంటోందన్నారు. ప్రసూతి సెలవులు ఎన్ని కాన్పులకైనా ఇస్తామని సీఎం ప్రకటించారు.

"మన కుటుంబ వ్యవస్థ ప్రపంచంలోనే అద్భుతం. జనాభా పెంచాలనే ప్రతిపాదనతో ఇప్పుడు ముందుకెళ్తున్నాం. తెలుగువారు ప్రపంచంలో అన్ని చోట్లా కీలకంగా పనిచేస్తున్నారు. కీలక రంగాల్లో అగ్రగామిగా ఉన్నారు. జపాన్, జర్మనీ.. భారతీయుల కోసం ఎదురు చూస్తున్నాయి. ప్రపంచంలోని ప్రతి కంపెనీని భారతీయులే నడపాలని కోరుకుంటున్నా. తెలంగాణకు అధిక ఆదాయం రావటానికి అప్పట్లో తెదేపా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలే కారణం. నిత్య విద్యార్థిని, నిరంతరం నేర్చుకోవటం నాకు ఇష్టం. నీటి లభ్యత, ఆహారం ఉత్పత్తి పెరగకుండా జనాభా పెరిగితే ఇబ్బందులు వస్తాయి. అందుకే జనాభా నిర్వహణ గురించి ఇప్పుడు చర్చ చేస్తున్నాం. అప్పట్లో జనాభా తగ్గదల గురించిపని చేశా. 20 ఏళ్ల తర్వాత ఇప్పుడు ప్రజల కోసంగట్టిగా పని చేశా.

### 20 ఏళ్ల తర్వాత ఇప్పుడు జనాభా పెరుగుదల గురించి మాట్లాడాల్సి వచ్చింది.

### రూ.లక్ష కోట్ల పెట్టుబడులు వచ్చేలా అమరావతి నిర్మాణం

ప్రధానిమోదీ వికసిత్ భారత్, నేను విజన్ 2047 అంటున్నాం. ఐదేళ్లుగా రాష్ట్రంలో ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారు. అమరావతి నిర్మాణం కొనసాగి ఉంటే ఈపాటికి ఇక్కడ రూపురేఖలు మారిపోయేవి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణ పనులు త్వరలో ప్రారంభమవుతాయి. రూ. లక్ష కోట్ల పెట్టుబడులు వచ్చేలా అమరావతి నిర్మాణం జరగబోతోంది. ఎస్ఆర్ఎం యూనివర్సిటీ విస్తరణకు అవసరమైన భూమి, నీరు ఇచ్చేందుకు సిద్ధంగాఉన్నాం. అంకుర కేంద్రం ఏర్పాట చేయాలని ఎస్ఆర్ఎంను కోరా. ఉద్యోగాలు చేసే వారిన కాకుండా ఉద్యోగాలు ఇచ్చే వారిని తయారు చేయాలని సూచించా. రాష్ట్రంలో ఇప్పుడు 2.58 లక్షల తలసరి ఆదాయం మాత్రమే ఉంది 2047 కల్లా ప్రజల తలసరి ఆదాయం రూ.58 లక్షలకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ ఏఐ ఉపయోగించుకునేలా.. పది సూత్రాల ప్రణాళికతో ముందుకు వెళ్తున్నాం.

పేదరికం లేని సమాజం కోసమే పీ4 విధానం. పేదలను పైకి తెచ్చేందుకు ప్రభుత్వాలు చేసే పనులతో పాటు మీరు కూడా సహకరించాలి. ప్రభుత్వ- ప్రైవేటు భాగస్వామ్యంతో సంపద పెరిగేలా ప్రణాళికలు రూపొందించాలి. ఉద్యోగాల కల్పన చాలా ముఖ్యం. హార్డ్ వర్క్ కంటే స్మార్ట్ వర్క్ ముఖ్యం. పని విధానంలో మార్పులు రావాలి. ఉత్పాదకత పెరిగేలా, ఫలితాలు ఉండేలా పని చేయాలి. చదువుకున్న మహిళలు ఇంటి నుంచే పని చేసేలా ప్రణాళికలు. మగ వారికంటే మహిళలు బాగా పని చేయగలుగుతారు.ఐటి ఉద్యోగుల్లో మహిళలు మగవారి కంటే ఎక్కువ జీతాలు పొందుతున్నారు. సాంకేతికత సాయంతో వ్యవసాయం చేయాలి. గ్రీన్ ఎనర్జీకి అధిక ప్రాధాన్యత ఇచ్చి ఇంధన రంగంలో అగ్రగామిగా ఎదగాలి. అమరావతి మొత్తం సోలార్ ఎనర్జీ సరఫరా ఉండేలా చూస్తాం. రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ఉపయోగించుకునేలా చర్యలు తీసుకుంటాం. అన్ని రంగాలకు క్వాంటం కంప్యూటింగ్ అనుసంధానం చేస్తాం" అని చంద్రబాబు వివరించారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## ఈనెల 16 నుంచి శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు




### - 108 హోమ గుండాలతో జ్ఞాన గాయత్రి మహాయజ్ఞం

అగ్ని న్యూస్, యర్రగొండపాలెం (మార్చి11): మండలం లోని కొలుకుల గ్రామంలో మార్చి 16 న బ్రహ్మోత్సవాల సందర్భంగా హరిద్వార్ వారిచే 108 హోమ కుండీ 432 జంటలతో జ్ఞాన గాయత్రి మహా యజ్ఞ హోమము జరుపుటకు యక్కలి రాఘవులు ఆధ్వర్యంలో కార్యక్రమము నిర్వహించనున్నారు. హరిద్వార్ లో శాంతి కుంజ్ అనే ఆశ్రమంలో 1926 వ సంవత్సరం నుండి ఈరోజు వరకు ఒక అఖండ జ్యోతి 2400 పుణ్యక్షేత్రంల నుండి మట్టి నీరు సేకరించి ఆ మట్టి నీరుతో ఒక కలశం తయారుచేసి ఆ అఖండ జ్యోతి కి ఈ కలశం కి 100 సంవత్సరముల నుండి అక్కడ ఉన్నటువంటి ఋషులు మునులచే పూజలు చేయించు వారి తపశక్తిని అందులోకి నింపటం జరిగినది.అటువంటి కలశము 16 తేదీ ఆదివారము కొలుకుల వచ్చుచున్నది. కావున అందరూ ఆ కలశమును స్పర్శ దర్శనం చేసుకొనవచ్చును. కావున ఈ హోమయజ్ఞంలో పాల్గొన దలచిన భార్యాభర్తలు ఈ ఫోన్ నెంబర్ కు 8500870077 గ్రంధి రమణారావు 9492320277 యక్కలి వెంకట సుబ్బారావు టీచర్ కి పై రెండు ఫోన్ నెంబర్లలో ఎవరికైనా ఫోన్ చేసి మీ పేరు మీ ఫోన్ నెంబరు నమోదు చేసుకోగలరు. పూజలో పాల్గొనేవారు పురుషులు వైట్ పంచ వైట్ టవలు, స్త్రీలు పసుపు చీరలే కపోతే ఎర్ర చీర ఈ రెండు కలర్లో ఏదైనా ధరించి ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చని హరిహర సేవా సమితి మరియు బాలాజీ సేవా సమితి వారు తెలిపారు.

## ఎసిబి వలలో ఇండస్ట్రియల్ అధికారి



(అగ్ని ప్రతినిధి,బాపట్ల జిల్లా)

జిల్లా లోని అద్దంకి లో ఏసీబీ అధికారులు మంగళవారం దాడులు నిర్వహించారు. ఎసిబి వలకు అవినీతి తిమింగళం పడింది.రు.40 వేలు లంచం తీసుకుంటూ జిల్లా ఇండస్ట్రియల్ అధికారి ఉమాశంకర్ పట్టుబడ్డారు. దీంతో అద్దంకి మండలం లోని ప్రభుత్వ అధికారులు ఒక్కసారి గా ఉలిక్కిపడ్డారు.



# అసాంఘిక కార్యకలాపాల పై ఉక్కు పాదం



## : ఎస్సై నాగరాజు

అగ్ని న్యూస్, కొమరోలు(మార్చి 11): కొమరోలు మండలంలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్ప డిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్సై నాగరాజు తెలిపారు.మండలం లో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అభిలసిస్తూ ప్రజలు చట్టా లకు లోబడి మెలగాలని, ఏ గ్రామం లోనైనా ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఆ విషయాన్ని తమ దృష్టికి తేవాలని, అలాంటి వారి పే ర్లు గోప్యంగా ఉంచబడుతుందని ఆయన తెలిపారు.మండలంలో ఎలాంటి అవాంచ నీయ సంఘటనలు జరగకుండా తన వంతు కృషి చేస్తానని, ఈ విషయంలో మండ ల ప్రజలు, ప్రజా ప్రతినిధులు తనకు సహకరించాలని ఎస్సై నాగరాజు విజ్ఞప్తి చేశారు.

# ఏపీలో ప్రభుత్వ స్కూళ్లకు కొత్త యూనిఫామ్




(అగ్ని ప్రతినిధి, అమరావతి)

వచ్చే విద్యా సంవత్సరం ఆరంభం (జూన్ 12) నుంచి స్కూల్ యూనిఫామ్లు మారనున్నాయి. కొత్త యూనిఫామ్లకు మంత్రి లోకేశ్ ఆమోదం తెలిపారు. ఏ రాజకీయ పార్టీలకు సంబంధించిన రంగులు, గుర్తులు లేకుండా ఈ యూనిఫాం రూపొందించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి కిట్లో భాగంగా స్టూడెంట్లకు యూనిఫామ్,బ్యాగు, బెల్ట్ ప్రభుత్వం అందించనుంది....



# ఇక జిల్లాకో ప్రత్యేక అధికారి.. సరికొత్త పాలనా వ్యవస్థకు సిఎం చంద్రబాబు శ్రీకారం

## - ప్రభుత్వ కార్యక్రమాల పర్యవేక్షణ, అమలు బాధ్యతలు



(అగ్ని ప్రతినిధి, అమరావతి)

రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతా కార్యక్రమాల్ని సమర్థంగా అమలు చేసేందుకు, పరిపాలనను బలోపేతం చేసేందుకు, వివిధ శాఖల మధ్య సమన్వయంతో సమస్యల సత్వర పరిష్కారానికి, ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు సీనియర్ ఐఏఎస్ అధికారుల్ని జిల్లాలకు ఇన్చార్జులుగా, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి స్థాయి అధికారులను జోనల్ ఇన్చార్జులుగా నియమించింది

### జిల్లా ఇన్చార్జులు గా నియమించిన అధికారుల బాధ్యతలు

- ప్రభుత్వ కార్యక్రమాల అమల్లో పాల్గొని జిల్లా కలెక్టర్, ఇతర జిల్లా అధికారులకు సహాయకారిగా ఉండాలి.
- 15 రోజులకోసారి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించాలి.
- గ్రామాల్లో పర్యటించాలి. నెలకు కనీసం రెండుసార్లు గ్రామాల్లో రాత్రి బస చేయాలి.
- ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల పరిష్కారంపై సమీక్షించాలి. తగు చర్యలు చేపట్టాలి.
- నెలవారీ పురోగతి నివేదికను జోనల్ ఇన్చార్జి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి సమర్పించాలి.

### జోనల్ ఇన్చార్జుల బాధ్యతలు

- ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాలకు వ్యూహాత్మక మార్గదర్శకత్వం అందించాలి.
- నెలవారీ సమీక్షలు నిర్వహించాలి.
- ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాల్లో పాల్గొనాలి. (ఉదా: ప్రతి నెల 1న పింఛన్ల పంపిణీ. ప్రతి 3వ శనివారం స్వర్ణాంధ్ర,స్వచ్ఛాంధ్ర)
- నెలకోసారి గ్రామాలను సందర్శించి అక్కడ రాత్రి బస చేయాలి.
- పారిశ్రామికవేత్తలు, రైతులు, లబ్ధిదారులు, ప్రజాప్రతి నిధులు, పన్ను చెల్లింపుదారులతో చర్చలు నిర్వహించాలి.
- జిల్లా కలెక్టర్లు, కీలక అధికారులకు పరిపాలనా సంబంధిత శిక్షణ అందించాలి.
- ప్రజా ఫిర్యాదుల పరిష్కార స్థితిని సమీక్షించాలి.
- ప్రభుత్వ కార్యక్రమాల అమల్లో అవాంతరాలను గుర్తించి, జాప్యానికి కారణాలను విశ్లేషించాలి.
- ముఖ్యమైన ప్రాజెక్టులకు నిధుల కేటాయింపు, వ్యయాన్ని సమీక్షించాలి.
- జిల్లా పురోగతి, సమస్యలు, సిఫారసులను ముఖ్య కార్యదర్శికి నివేదించాలి.....




తక్కువ పెట్టుబడి.
ఎక్కువ భూమి..
అత్యధిక ఆదాయం...

V GROW DEVELOPERS

సిరి క్షేత్రం

ఎర్ర చందనం వ్యవసాయ భూములు

మన మార్కాపురం వాసులచే ప్రారంభించబడిన మొట్ట మొదటి రెడ్ శాండిల్ వెంచర్స్ కంపెనీ

60 ఎకరాల విస్తీర్ణంలో

కేవలం 746/- కే గజం



సిరి క్షేత్రం లో పెట్టుబడి తో..
మీ పిల్లల భవిష్యత్తు కు బంగారు బాటలు వేయండి



మరింత సమాచారం కొరకు సంప్రదించండి
+91 9111 822 822

కంపెనీ డైరెక్టర్స్
మేడం సత్యనారాయణ
దొంతిరెడ్డి వెంకటరెడ్డి
జవ్వాజి సాయికృష్ణ


Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)